అక్షరార్చన
AKSHARARCHANA

పాఠం పేరు: చిన్ని శిశువు

తరగతి: 7 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారధి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాల సంఖ్య: 14






N.పార్థ సారధి. S.A (TEL) 9866647047
ID.NO:0718450

***సాధించాల్సిన సామార్థ్యాలు:-***

**అ) అవగాహన – ప్రతిస్పందన**

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని పద కవితను భావయుక్తంగా రాగయుక్తంగాపాడి, భావాన్ని సొంతమాటల్లో చెప్పించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని పద కవితను సమగ్రంగా అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం. ఇచ్చిన సంకీర్తనను రాగయుక్తంగా పాడడం,నియోజనాలను పూర్తిచేయడం.

**ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత**

III.స్వీయరచన: పద కవితను అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: పద కవిత ఆధారంగా నేర్చుకున్న చిన్న పిల్లల నవ్వుల,చేష్టల కు తల్లిదండ్రులు ఎలా మురిసిపోతారో తెలుసుకుంటూ తమ బాల్య జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు. చిన్నపిల్లల చేష్టలను రాయడానికి ప్రయత్నిస్తారు.

**ఇ) భాషాంశాలు**

V. పదజాలం: అర్థాలు,సొంతవాక్యాలు,పర్యాయపదాలు,సొంతవాక్యాలను,ప్రకృతి-వికృతులను తెలుసుకొని రాయగల్లడం, పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం.

VI.వ్యాకరణాంశాలు: నిత్య,నిషేధ,వైకల్పికాలను గురించి తెలుసుకుంటూ బహుళం అను పారిభాషిక పద నియోజనాలను పూర్తిచేస్తారు. – తృతీయావిభక్తి గురించి తెలుసుకోవడం.

VII. ప్రాజెక్టు వర్కు: ఇచ్చిన ప్రాజెక్టు వర్కు ద్వారా అన్నమయ్య,త్యాగయ్య కు సంబంధించిన పద కవితలను సేకరిస్తారు.

-prepared by N.పార్థ సారధి. S.A (TEL) 986664

తల్లిదండ్రులు తమకు పుట్టిన శిశువును చూసి ఆనందిస్తారు. ఆ శిశువు నవ్వులు, చేష్టలు చూసి మురిసిపోతుంటారు. అలా అన్నమయ్య బాలకృష్ణుని బాల్యాన్ని ఊహించారు. దానిని వర్ణించిన తీరుని విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

అ) ప్రక్రియ : పదకవిత. పద కవితనే దేశికవిత్వం అని కూడా అంటారు. ఇది సంగీతంతో కూడినది.గాన యోగ్యము.సంగీత సాహిత్యాలకు సమప్రాధాన్యత ఉంటుంది. పదం అంటే పొందబడినది అని అర్థం. రాగం,తాళం తో పొందబడిన సంగీతాత్మక ప్రక్రియ. దీనికే పదం,కృతులు,,కీర్తనలు అని కూడా పేరు.

ఆ) ఆధారం : తాళ్ళపాక అన్నమాచార్యుల గారిచే రచించబడిన సంకీర్తనలు లోనిది..

ఇ) ప్రత్యేకత : విద్యార్థులలో చిన్న పిల్లల చేష్టలకు తమ తల్లిదండ్రులు ఎలా మురిసిపోతారో తెలియజేస్తూ భగవంతుని బాల్యపు మధురిమలను వారి తల్లిదండ్రులు ఎలా ఆనందించారో చెప్తూ ,పద కవితలను పరిచయం చేయడం ఇత్యాది.

ఈ) సాధించే సామర్థ్యాలు: 1. పాఠ్యాంశంలోని పద కవితను భావంతో ,రాగంతో పాడగలగడం.

2. పదకవితలోని భావాన్ని గ్రహింపజేసి విద్యార్థులలో బాల్యపు మధురిమలను,తల్లిదండ్రుల మురిపాలపట్ల ఆసక్తిని పెంపొందించడం.

3. పాఠంలోని పదాలను సొంతవాక్యాలలో ఉపయోగింపజేయడం.

4. కొన్ని సంకీర్తనలను సేకరించి నేర్చుకొనేలా వారిలో ఆసక్తిని కలిగించడం .

ఉ). పరిశీలనా గ్రంథాలు:శ్రీతాళ్ళపాక అన్నమాచార్యులగారి సంకీర్తనలు, తెలుగుబాట -7.తెలుగునిఘంటువు,పెద్ద బాలశిక్ష.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | **వినడం – ఆలోచించి మాట్లాడడం**<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | **1. ఉపోద్ఘాతం-పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం.<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br>తల్లిదండ్రులు తమకు పుట్టిన శిశువును చూసి ఆనందిస్తారు. ఆ శిశువు నవ్వులు, చేష్టలు చూసి మురిసిపోతుంటారు. అలా అన్నమయ్య బాలకృష్ణుని బాల్యాన్ని ఊహించారు. దానిని వర్ణించిన తీరుని తెలియజేస్తూ *శీర్షికా ప్రకటనం నల్లబల్లపై గావిస్తాను*<br>**2. బోధన,చర్చ - అవగాహన**<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*పదకవిత ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br>చిన్ని శిశువు<br>**పద కవిత**<br>పద కవితనే దేశికవిత్వం అని కూడా అంటారు.<br>ఇది సంగీతంతో కూడినది.గాన యోగ్యము.<br>సంగీత సాహిత్యాలకు సమప్రాధాన్యత ఉంటుంది.<br>పదం అంటే పొందబడినది అని అర్థం.<br>రాగం,తాళం తో పొందబడిన సంగీతాత్మక ప్రక్రియ.<br>దీనికే పదం,కృతులు,,కీర్తనలు అని కూడా పేరు. | 1. చిత్రాలు చూడండి. చిత్రాల గురించి మాట్లాడండి?<br>2. పిల్లలు ఎవరెవరు ఏంచేస్తున్నారు? ఊహించి చెప్పండి.<br><br>*మీ అమ్మ నీకు చిన్నతనంలో ఎలాంటి పాటలు పాడిందో తెల్పండి.<br>* నీకు తెలిసిన ఒక భక్తి గీతాన్ని పాడుము.<br> |

-prepared by N. పార్థ సారథి. S.A (TEL) 9866647047

## రెండవ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు – అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| 2 వ<br>పీరియడ్ | *** విద్యార్థులకు సూచనలు**<br><br>పII చిన్ని శిశువూ చిన్ని శిశువూ<br>ఎన్నడూ జూడమమ్మ యిటువంటి శిశువూ II<br>చ II తోయంపు గురులతోడ దూగేటి<br>శిరసు, చింత<br>కాయల వంటి జడల గములతోడ<br>మ్రోయుచున్న కనకపు మువ్వల<br>పాదాలతోడ<br>పాయక యశోద వెంట పాటాడు శిశువూ | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* పాఠంలోని బొమ్మల ఆధారంగా విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే రాగయుక్తంగా బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవితను భావయుక్తంగా రాగయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పదకవిత్వ భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | నల్లబల్ల, పాఠ్యపుస్తకం,దృశ్యశ్రవణ పరికరాలు<br><br>భావం : చిన్ని కృష్ణుని వంటి శిశువుని ఎప్పుడు చూడలేము. దట్టమైన వెంట్రుకలతో ఊగే శిరస్సు, చింతకాయల వంటి జడలతో వుంటాడు. ఆయన పాదాలకున్న బంగారు గజ్జలలోన్ మువ్వలు మ్రోగుతుండగా తన తల్లియైన యశోదను వదలకుండా తిరుగుతుంటాడు. | 1. చిన్ని కృష్ణుడు ఎలావున్నాడు?<br>జ.)దట్టమైన వెంట్రుకలతో ఊగే శిరస్సు, చింతకాయల వంటి జడలతో ఉంటాడు.<br>2.శిశువు అనగా వ్యుత్పత్త్యర్థం ఏమిటి?<br>జ.) ఎక్కువ కాలం నిద్రించునది<br><br>**అర్థాలు**<br>1.తోయము = దట్టమైన<br>2.పాయక = విడువక<br>పాటాడు = తిరుగాడు (సొంత వాక్యం వ్రాయండి)<br>*పసిపిల్లలు ఇంట్లో తిరుగాడుతుంటే పెద్దలు మురిసిపోతుంటారు.<br><br>**ఇంటి పని**<br>1. చిన్ని కృష్ణుడు ఎవరివెంట తిరుగాడుతుంటాడు?<br>2. ఈ పద కవితా భాగాన్ని రాగయుక్తంగా పాడడానికి సాధనచేయండి |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ<br>పీరియడ్ | చ II ముద్దుల వ్రేళ్లతోడ మొరవంక యుంగరాల<br>నిద్దపుం జేతుల పైడి బొద్దుల తోడ<br>అద్దపుం జెక్కులతోడ అప్ప లప్ప లని నంత<br>గద్దించి యశోదమేను కౌగిలించు శిశువూ II<br>II చిన్ని II<br>చ II బలుపైన పొట్టమీది పాలచారాల తోడ<br>నులివేడి వెన్న దిన్న నోరి తోడ<br>చెలగి నేడిదే వచ్చి శ్రీ వెంకటాద్రిపై<br>నిలిచి లోకములెల్ల నిలిప్న శిశువూ II<br>II చిన్ని II<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ - అవగాహన**<br>* పిల్లలచే రాగయుక్తంగా బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవితను భావయుక్తంగా రాగయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పదకవిత్వ భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | నల్లబల్ల, పాఠ్యపుస్తకం,దృశ్యశ్రవణ పరికరాలు<br>**భావం**<br>చిన్ని కృష్ణుని ముద్దులోలికే మృదువైన చేతివేళ్ళకు మెరిసే ఉంగరాలు ఉన్నాయి. చెక్కిళ్లు అద్దం వలె మెరుస్తున్నాయి. చిన్నితండ్రి ! అని పిలువగానే కేరింతలు కొడుతూ వెళ్ళి యశోదను గట్టిగా కౌగిలించుకుంటున్నాడు.<br>చిన్ని కృష్ణుడి పొట్టమీద ఉన్న పాలచారలు వలన కడుపునిండా పాలుతాగాడని తెలుస్తుంది. నోటిలో నులివెచ్చని వెన్న ఉంది. అలాంటి చిన్ని శిశువు నేడు వెంకటాచలం పై నిలిచి వెంకటేశ్వరునిగా ఈ లోకాలన్నింటిని కాపాడుచున్నాడు. | 1. చిన్ని కృష్ణునిని యశోద ఏమని పిలుస్తుంది?<br>జ) చిన్ని తండ్రీ! చిన్ని తండ్రీ!.<br>2. చిన్ని శిశువు నేడు ఎక్కడ ఉన్నాడు?<br>జ) వెంకటాచలంపై వేంకటేశ్వరునిగా<br>**అర్థాలు**<br>1.నిద్దము = అందము<br>2.బొద్దులు = ముదుగులు<br>అద్రి =పర్వతము (సొంత వాక్యం వ్రాయండి)<br>* శ్రీ వెంకటేశ్వరుడు తూర్పు కనుమలలోని శేషాచల పర్వతాలలో ఉన్నాడు<br>**ఇంటి పని**<br>1.శ్రీ కృష్ణుని అల్లరిపనులు గురించి రాయండి?<br>2. మీ ఇంట్లో/మీ చుట్టుప్రక్కల ఉన్న చిన్ని శిశువు గురించి నాలుగు వాక్యాలను రాయండి?<br>అన్నమయ్య,త్యాగయ్య కీర్తనలను సేకరించి రాయండి .<br>( మొదటి మూల్యాంకనం)<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 3వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ పీరియడ్ | కవి పరిచయం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>* బొమ్మల ఆధారంగా కవి ఎవరో గుర్తించి చెప్పమంటాను<br>**కవి పరిచయం-చదివించుట - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవి గురించి పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ కవి గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,చార్టు<br><br>కవిపేరు: తాళ్ళపాక అన్నమాచార్యులు<br>కాలం: 09.05.1408 -23.02.1503<br>జన్మస్థలం: కడప జిల్లా తాళ్ళపాక గ్రామం<br>రచనలు: శ్రీ వెంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ 32 వేల సంకీర్తనలు, 12 శతకాలు, ద్విపద రామాయణం, సంకీర్త లక్షణం, శృంగార మంజరి, వేంకటాచల మాహాత్మ్యం మొ.వి<br>బిరుదులు : పదకవితా పితామహుడు | 1. తాళ్ళపాక అన్నమాచార్యుల రచనలు తెల్పండి?<br>జ) శ్రీ వెంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ 32 వేల సంకీర్తనలు, 12 శతకాలు, ద్విపద రామాయణం, సంకీర్త లక్షణం, శృంగార మంజరి, వేంకటాచల మాహాత్మ్యం మొ.వి.<br>**ఇంటి పని**<br>ఈ పాఠ్యభాగ కవి గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 5వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**ఉక్తలేఖనం**<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br> | శిశువు –శిరసు – గద్దించి – కీర్తన – వాగ్గేయ కారుడు-తోయం-మొరవంక. మొ.వి.<br>**ఇంటి పని**<br>తప్పులుగా రాసిన పదాలను సాధన చేసి మరలా రాయండి |

-prepared by N. పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 5వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన<br> | **<u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u>**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br><u>సామర్థ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన</u><br>1.పాఠం అర్థం చేసుకోవడం, పద కవిత అవగాహన, ప్రత్యేక పదాల అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.పద కవిత్వం లోని భావాన్ని తెలుసుకోవడంలో, సంకీర్తన పఠనం లో విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ప్రశ్నించి గ్రహిస్తాను.<br>3.పాఠంలోని కవిత్వాన్ని భావానికి తగినవిధంగా చదివిస్తాను.<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.ఇచ్చిన సంకీర్తనను చదివించి దానిపై ప్రశ్నించడం ద్వారా వారి అవగానాశక్తిని తెలుసుకొంటాను. | నల్లబల్ల, పాఠ్యపుస్తకం,దృశ్యశ్రవణ పరికరాలు<br>జో అచ్యుతానంద జోజో ముకుందా<br>రావె పరమానంద, రామ గోవిందా జోజో జోజో<br>పాలవారాశిలో పవళించినావు,<br>బాలుగా మునులకు అభయమిచ్చినావు,<br>మేలుగా వసుదేవునకుదయించినావు,<br>బాలుడై ఉండి గోపాలుడైనావూ జోజో జోజో<br><br>నందు నింటను జేరి నయముమీరంగా<br>చంద్రవదనలు నీకు సేవచేయంగా<br>అందముగ వారిండ్ల ఆడుచుండంగా<br>మందలకు దొంగ మా ముద్దురంగా జోజో జోజో | 1.చిన్ని శిశువు సంకీర్తనను భావయుక్తంగా, రాగయుక్తంగా పాడండి.<br>2. పిల్లల బాల్యాన్ని మ సొంతమాటల్లో రాయండి?<br>3.తల్లికి బిడ్డలపై ఎలాంటి మమకారం ఉంటుందో తెల్పండి.<br><u>దేశభక్తి గేయంపై ప్రశ్నలు</u><br>1.అన్నమయ్య జోల పాటలో ఎవరిని గురించి వర్ణించాడు?<br>...............................................<br>2. కృష్ణుడు ఎవరింత పెరిగాడు?<br>....................................<br>3.కృష్ణుడు ఎవరికి పుత్రుడుగా జన్మించాడు?<br>.....................................................<br>4.మునులకు అభయం ఇచ్చింది ఎవరు<br>...............................................?<br>**<u>ఇంటి పని</u>**<br>ఈ సంకీర్తనను నేర్చుకుని రాగయుక్తంగా పాడండి. |

# 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7 వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br> | **ఇంటి పని**<br>1.చిన్ని శిశువు జడల గురించి రాయండి?<br>2.చిన్ని కృష్ణుడు ఎలాంటి ఆభరణాలు ధరించాడు?<br>3.అన్నమయ్య గురించి రాయండి<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

<table>
<tr><th>పీరియడ్ సంఖ్య</th><th>బోధనాంశం</th><th>బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు</th><th>సామాగ్రి</th><th>మూల్యాంకనం</th></tr>
<tr>
<td>8 వ పీరియడ్</td>
<td>వ్యక్తీకరణ- సృజనాత్మకత</td>
<td><u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u><br>
* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>
* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>
* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>
<u>సామార్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు- సృజనాత్మకత</u><br>
1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>
2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>
3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>
4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>
5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>
6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>
7.సృజనాత్మకంగా,వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>
8.దోషాలను సరిచేస్తాను.<br>
9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.</td>
<td>నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>
<u>సృజనాత్మకత అంశం:</u><br>

<table>
<tr><th>*</th><th>అన్నమయ్య శిశువు</th><th>నేను చూసిన శిశువు</th></tr>
<tr><td>జుట్టు</td><td>దట్టము</td><td>దట్టము</td></tr>
<tr><td>జడలు</td><td>చింతకాయలు</td><td>చింతకాయలు</td></tr>
<tr><td>గజ్జెలు</td><td>బంగారం</td><td>వెండి</td></tr>
<tr><td>ఉంగరాలు</td><td>ఉన్నాయి</td><td>లేవు</td></tr>
<tr><td>ఆహారం</td><td>వెన్న తిన్నాడు</td><td>గంజి తాగాడు</td></tr>
<tr><td>జోళ్ళు</td><td>లేవు</td><td>ఉన్నాయి</td></tr>
<tr><td>స్థితి</td><td>ధనవంతుడు</td><td>బీదవాడు</td></tr>
</table></td>
<td><u>ఇంటి పని</u><br>
1. పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.<br>
2.అన్నమయ్య చెప్పిన శిశువుకు, మీరు చూసిన శిశువుకు గల పోలికలు రాయండి.<br>
3. చిన్న పిల్లల చేష్టలు సొంతమాటల్లో రాయండి.<br>
</td>
</tr>
</table>

# 7వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౯ వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్ధ్యాల సాధన – భాషాంశాలు**<br>1.పదాలకు అర్థాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సమానార్థక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3.సొంతవాక్యాలు పదపట్టిక పూర్తిచేస్తారు.<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.భాషాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>౯.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**అర్థాలు – సొంతవాక్యాలు**<br>ఈ రోజు పైడి ధర పెరిగింది<br>పైడి= బంగారం<br>**పర్యాయ పదాలు**<br>1. ఇది పుత్తడి బొమ్మ, అది స్వర్ణ దేవాలయం<br>జ.)బంగారం = పుత్తడి – స్వర్ణం<br>**ప్రకృతి – వికృతి**<br>చేష్ట - చేత<br>**వ్యతిరేఖపదాలు**<br>చిన్న X పెద్ద, కోపం X సంతోషం<br>**పట్టిక ఆధారంగా పదాలు రాయుట** | **ఇంటి పని**<br>*గీత గీసిన పదాలకు అర్థాలను రాయండి వాటితో సొంతవాక్యాలను రాయండి .<br>1. చిన్ని కృష్ణునికి నవనీతం అంటే ఇష్టం<br>2.పిల్లల కురులు నిగనిగలాడుతుంటాయి<br>3.తల్లికి శిశువు సంరక్షణ ముఖ్యం<br>*కింది వాక్యాలలో సమానార్థక పదాలు గుర్తించి రాయండి<br>1.కిటికీకి దర్పణం బాగుంది. రేఖ చేతిలో ముకురం ఉంది<br>అద్దం =...............................<br>2.మా అయ్య పొలానికి వెళ్ళాడు . మా స్నేహితుని నాన్న ఉపాధ్యాయుడు.<br>తండ్రి =....................................<br>*కింది పదాలలో ప్రకృతి –వికృతులను గుర్తించండి.<br>1. ఫలం ( ) 1. బంగారం<br>2. పయసు ( ) 2.పండు<br>3. భృంగారం ( ) 3. నీరు<br>*పట్టిక ఆధారంగా పదాలు<br>1. మువ్వలు 2. శిశువు 3.......... 4.................... |

| | | | | |
|---|---|---|---|---|
| శి | శు | వు | వె | న్న |
| ర | కొ | గి | లిం | చు |
| సు | ము | వ్వ | లు | పా |
| పై | ముం | గు | రు | లు |
| డి | అ | న్న | మ | య్య |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – వ్యాకరణాంశాలు – బహుళము**<br>1.బహుళమును నలబల్ల, చార్టు ద్వారా వివరిస్తాను<br>2 ఖాళీలను సరైన పదాలతో పూరింపజేయిస్తాను..<br>3. పారిభాషిక పదాలను వివరిస్తాను.<br>4. పదాలు విడదీసి పూర్వ పదం –పరపదాలను గుర్తింపజేస్తాను. అక్షరాలు విడదీసి పూర్వ స్వరం – పరస్వరం గుర్తింపజేస్తాను. వ్యాకరణాంశాలను తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>5. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను. తరగతి చర్చ ద్వారా సంధి నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>6.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>7.దోషాలను సరిచేస్తాను.<br>8.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**నిత్యం**<br>క్రింది వాక్యాలను చదివి గీత గీసిన పదాలను పరిశీలించి సంధి జరిగిన విధానాన్ని గమనించండి.<br>1. టంగుటూరి ప్రకాశమంతడు తెల్లవారికి సింహస్వప్నం<br>ప్రాకాశమంతడు = ప్రకాశము+అతడు<br>(మ్+ఉ = ము) + అ = మ<br>సంధి నిత్యముగా జరిగింది<br>**నిషేధం**<br>1రాముని దూతయితడు<br>దూతయితడు = దూత +ఇతడు<br>(త్+అ = త ) + ఇ = తి<br>~~దూతితడు~~ X దూతయితడు ✓<br>సంధి జరగలేదు | **ఇంటి పని**<br>* కింది పదాలను విడదీయండి .<br>1. చుక్కలు మిలమిల మెరుస్తాయి ఎందుకని?<br>ఎందుకని =..................+..................<br>2. కొత్తగా వచ్చిన వ్యక్తిని మీరెవరు? అని నాన్న అడిగారు<br>మీరెవరు = ..................+..................<br>3. మా రాజు మనస్సైన రాజు<br>మనస్సైన =....................+................<br>4. ప్రజలు అల్లూరి సీతారామరాజెక్కడని అడిగారు<br>రాజెక్కడ=..................+..................<br>* కింది పదాలను విడదీయండి .<br>1.కొత్త బట్టలు మాయమ్మ ఇచ్చింది<br>మాయమ్మ =.................+................<br>2. మాయయ్య వ్యవసాయం చేస్తున్నాడు<br>మాయయ్య=.............+................<br>3.ఓయమ్మ!నీ కుమారుడు అల్లరి పిల్లవాడు<br>ఓయమ్మ =................+................<br>4. మాయిల్లు గాంధీ నగర్ లో ఉంది.<br>మాయిల్లు=................+.................... |

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| 11 వ<br>పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్ధ్యాల సాధన –వ్యాకరణాంశాలు**<br>- బహుళకము<br>1.బహుళకమును నలబల్ల, చార్టు ద్వారా వివరిస్తాను<br>2 ఖాళీలను సరైన పదాలతో పూరింపజేయిస్తాను..<br>3. పారిభాషిక పదాలను వివరిస్తాను.<br>4. పదాలు విడదీసి పూర్వ పదం –పరపదాలను గుర్తింపజేస్తాను. అక్షరాలు విడదీసి పూర్వ స్వరం – పరస్వరం గుర్తింపజేస్తాను. వ్యాకరణాంశాలను తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>5. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను. తరగతి చర్చ ద్వారా సంధి నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>6.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>7.దోషాలను సరిచేస్తాను.<br>8.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**వైకల్పికము**<br>క్రింది వాక్యాలను చదివి గీత గీసిన పదాలను పరిశీలించి సంధి జరిగిన విధానాన్ని గమనించండి.<br>1. మా మేనత్త చాలా మంచిది<br>మేనత్త = మే న +అత్త =మేనత్త /మేనయత్త<br>(న్+అ =అ) + అ (సంధి జరుగుట) (సంధి జరుగకపోవుట)<br>**సంధి వైకల్పికముగా జరిగింది**<br>**అన్యవిధము**<br>1.నేను నిద్రలో ఒకానొక సమయంలో ఉలిక్కిపడతాను<br>ఒకానొక = ఒక +ఒక<br>(క్+అ =క) + ఒ =కొ ⟶ ~~ఒకొక~~ X<br>ఒకానొక అని వేరొక రూపము ఏర్పడింది | **ఇంటి పని**<br>* కింది పదాలను విడదీయండి .<br>1. ప్రతి ఒక్కరికీ మంచి మనస్సైన మిత్రుడుండాలి<br>మనస్సైన = మనసు+ఐన = మనస్సైన /మనసుయైన<br>2.గంపలతో పూలెత్తవలెను<br>పూలెత్తి=.........+...............=...../.....<br>3.హరి! మీరేమంటిరి<br>ఏమంటిరి =.........+...........=....../....<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

# బహుళకము



| నిత్యము | నిషేధము | వైకల్పికము | అన్యవిధము |
|---|---|---|---|
| ఎందుకని = ఎందుకు +అని | మాయమ్మ= మా + అమ్మ = ~~మామ్మ~~ x | మేనత్త = మేన+అత్త = మేనత్త/మేనయత్త | ఒకానొక = ఒక+ఒక = ~~ఒకొక~~ x ఒకానొక |
| పై ఉదాహరణలో సంధి జరిగినది | పై ఉదాహరణలో సంధి అస్సలు జరగలేదు | పై ఉదాహరణలో సంధి రెండు విధాలుగా జరిగినది | పై ఉదాహరణలో సంధి వేరొక విధముగాజరిగినది |

* పై ఉదాహరణలన్నియు గమనించండి . సంధులన్నియూ 'పూర్వ పరస్వరంబులకు పరస్వరంబు ఏకాదేశమగుట సంధి యనబడును ' అను వ్యాకరణ నియమానికి అనుసరించి సంధి జరిగిన పదాలు. కానీ కొన్ని చోట్ల సంధి జరుగక ' సంధి లేని చోట స్వరంబునకంటే పరమైన స్వరమునకు యడాగమమగును ' అను యడాగమ సంధిని అనుసరించి సంధి జరిగినది. కొన్ని చోట్ల సంధి అస్సలు జరగలేదు. కొన్ని చోట్ల వేరొక రూపము వచ్చినది. ఈవిధంగా బహుళ రూపములో సంధులు జరుగుతాయి.

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామర్ధ్యాల సాధన –వ్యాకరణాంశాలు- తృతీయా విభక్తి**<br>1. *విభక్తిని, తృతీయా విభక్తిని పరిచయం చేస్తాను<br>2. వ్యాకరణాన్ని అర్థంచేసికున్న తీరును ఉదాహరణలను అడిగి వారి అవగాహనను పరిశీలిస్తాను.<br>3.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>4.దోషాలను సరిచేస్తాను.<br>5.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 | **తృతీయా విభక్తి**<br>విభక్తి అనగా వాక్యములోని వేర్వేరు పదములకు అన్వయము కలిగించు ప్రత్యయములను, పదములను విభక్తులంటారు. ఇవి రెండు పదముల మధ్య సంబంధాన్ని కలిగిస్తాయి.<br>* కారణాన్ని , ఉపయోగాన్ని, సాధనాన్ని గురించి తెలియజేసే సంధర్భంలో తృ తీయా విభక్తిని వాడతారు<br>*చేతన్, చేన్,తోడన్,తోన్ -తృతీయా విభక్తి<br>బోయవాడు బాణము **తో** పక్షిని కొట్టాడు<br>* ఇచ్చట బోయవానికి పక్షిని కొట్టడానికి బాణము ఉపయోగపడినది.<br>దేవునిని భక్తి శ్రద్దల **తో** పూజించారు<br>* దేవునిని పూజించడానికి ఇచ్చట భక్తి శ్రద్ధలు కారణము<br><br>**సమాస పదాలను విగ్రహ వాక్యాలుగా రాయుట**<br>యశోద మేను = యశోద యొక్క మేను<br>సమాస పదము విగ్రహ వాక్యము<br>క్రింది పదాలను విడదీయండి<br>వెన్నదిన్న = వెన్న+తిన్న , లోకములెల్ల =లోకములు+ఎల్ల | **ఇంటి పని**<br>క్రింది పట్టికను వాక్య రూపంలో రాయండి<br>1.బోయవాడుబాణం / 2.దేవుని భక్తి శ్రద్ధల / 3.వాల్మీకి 24 వేల శ్లోకాల / 4. కుశలవులు సప్తస్వరాల — తో — పక్షిని కొట్టాడు / పూజించాడు / రామాయణం రచించాడు / పాట పాడారు<br>**సమాస పదాలను విగ్రహ వాక్యాలుగా రాయండి**<br>1. చిన్ని శిశువు =..........................<br>2. వేషభూషణములు =...............................<br>క్రింది పదాలను విడదీయండి<br>1.వెంకటాద్రి =..................+.....................<br>2.తూగేటి = ...................+..................... |

# 9వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 13 వ పీరియడ్ | ప్రాజెక్ట్ వర్క్ | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>సామార్ధ్యాల సాధన – ప్రాజెక్ట్ వర్క్<br>1. ప్రాజెక్ట్ వర్క్ కోసం తరగతి జట్లను సిద్ధం చేస్తాను.<br>2. ప్రాజెక్ట్ వర్క్ లో గల లోపాలు లేకుండా తగు సూచనలు చేస్తాను.<br>3.ప్రాజెక్ట్ అంశాలు కు సంబంధించిన విశ్లేషణ చేస్తాను.<br>4. అన్నమయ్య,త్యాగయ్య కీర్తనలసేకరణపై అవగాహన కల్గిస్తాను.సేకరించిన వాటిని ప్రదర్శిస్తాను<br>5.ప్రాజెక్ట్ వర్క్ కి సంబంధించిన అంశాలు ఎక్కడెక్కడ లభిస్తాయో సూచిస్తాను.<br>6. గ్రంథాలయ పుస్తకాలు, ఇంటర్నెట్ URL లు తెలియజేస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9. జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల<br>ప్రాజెక్ట్ వర్క్ నమూనా<br><br><br> | **ఇంటి పని:**<br>అన్నమయ్య,త్యాగయ్య కీర్తనలను సేకరించి రాయండి .<br>( మొదటి మూల్యాంకనం)<br><br>prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 |

## 8వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 14 వ పీరియడ్ | చమత్కార పద్యం,<br>మీకు తెలుసా &<br>నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – చమత్కార పద్యం**<br>1.చమత్కార పద్యాన్ని పిల్లలచేత చదివింపజేసి వివరిస్తాను.<br>2.అందులోని విశేషాలను తెలియజేస్తాను..<br>3.పద్యంలోని చమత్కారాన్ని పరిచయం చేస్తాను .<br>4.పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>5. కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>6. సొంతశైలిలో కొన్ని వాక్యాలు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను.<br>7. మీకు తెలుసా? అను అంశములోని పదాలను వివరిస్తాను | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,<br>యోధుడెవ్వడు కురుబలమున?<br>మాధవ సఖుడేమి యెక్కి మరి తిరుగాడున్?<br>సాధించెనెవని రాముడు?<br>రాధేయుడు నందినెక్కి రావణుని గెల్చెన్<br> | 1. కౌరవ సైన్యంలో యోధుడెవ్వరు ?<br>2. శివుడు ఏ వాహనాన్ని ఎక్కి తిరుగుతాడు ?<br>3.రాముడు ఎవరిపై విజయాన్ని సాధించాడు?<br>4. ఈ ప్రశ్నలకు సమాధానాన్ని గుర్తించండి?<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| **** | నేనివి చేయగలనా? | <u>నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన</u><br><br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.

** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.




(మాకు తెలిసినంత విజ్ఞానంతో తయారు చేసినది. ఇదియే ప్రామాణికం కాదు)

* మీ విలువైన సలహాలు, సూచనలను అందించగలరని మనవి.

- అక్షరార్చన.కామ్